# కథావేదిక


**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

విజయవాడ నుండి ఈ మధ్యే విశాఖపట్నం ట్రాన్స్‌ఫర్ అయింది నాకు. ఒక విధంగా చెప్పాలంటే నేనే చేయించుకున్నాను ఆ ఊరిలో ఉండలేక. ఇప్పుడిప్పుడే ఆఫీసులో అందరూ పరిచయమవుతున్నారు. ఎవరు ఎలాంటి వారో...కొంచెం కొంచెం గమనించడం మొదలుపెట్టాను.

ఈ రోజు జీతాల రోజు...రోజూ కంటే హడావిడి కాస్త ఎక్కువగా ఉంది ఆఫీసులో.

నా జీతం తీసుకొని నెల బడ్జెట్ వేయసాగాను ఎప్పటిలాగే! ఇంతలో నా పక్క సీటు వేణు దగ్గరకి వచ్చారు సత్యానందం కామేశాలు.

ఒకరినొకరు పలకరించుకున్నాక..."గుర్తుందా ఈవేళ్టి పార్టీ ఖర్చు నీదే!" అన్నాడు వేణు సత్యానందం వంక చూస్తూ.



"లేకేం? అందుకేగా నీ దగ్గరకు వచ్చింది...వెళ్దాం మరి!'' అన్నాడు సత్యానందం తొందరపెడుతూ.

"ఇప్పుడే వెళ్లి ఏం చేస్తాం గానీ...ఎలాగైనా ఈసారి ఆ ఉదయ్‌గాడిని మనతో తీసుకెళ్లాలి'' అన్నాడు వేణు.

"అమ్మో...వాడు మందు పార్టీకి ఆమడ దూరం...వాడు రాడు గానీ, ఎందుకు వృథా ప్రయాస?'' అన్నాడు కామేశం.

"అసాధ్యాలను సాధ్యం చేయడంలోనే మజా ఈ వేణుకి...ఏమైనా ఓ పట్టు పట్టాల్సిందే గురువుగారిని ఈ రోజు'' అన్నాడు వేణు.

"నువ్వేన్నన్నా చెప్పు...వాడు రాడు. నేను బెట్ కడతాను'' అన్నాడు కామేశం.

"సరే వాడు రాకపోతే నేను మీ ఇద్దరికీ పార్టీ ఇస్తా'' అన్నాడు వేణు.

ముగ్గురూ సై అంటే సై అనుకున్నారు.

* * *



## వినూత్న చిత్రం

చూడగానే ఆకట్టుకుని చక్కిలిగింతలు పెట్టే ఛార్మి ఇపుడు ఓ ప్రధాన పాత్రలో కన్పించి కవ్వించనుంది. 'ఐతే' చిత్రాన్ని రూపొందించిన గంగరాజు నిర్మిస్తున్న 'అనుకోకుండా ఓ రోజు' చిత్రంలో హీరోయిన్‌గా ఛార్మికి అవకాశం ఇచ్చారు. 'ఈ చిత్రం నాకు మంచి బ్రేక్‌నిస్తుంది. ఐతే తరహాలో ఈ సినిమా కథ కూడా డిఫరెంట్‌గా ఉందంటున్నారు. ఆ సినిమాలాగే ఈ సినిమా మంచి హిట్ అయితే ఛార్మి దశ తిరిగినట్టేనేమో!




ఈ మద్యనిషేధం ఎత్తేశాక...ఏ చిన్న అకేషన్ దొరికినా మందుపార్టీలు ఇచ్చుకోవడం మామూలైపోయింది.

ఏదో విధంగా తాగేందుకు ప్రతీదానికీ వందేలు... ఆ పేరుతో మందుపార్టీలు ఇచ్చుకోవడం పరిపాటి అయింది.

అలా తమతో చేరని వాళ్లని వాజమ్మల కింద జమకట్టి మాట్లాడుతూ ఉంటారు.

వాళ్ల మాటల సారాంశం ఒక్క క్షణం నన్ను గతంలోకి లాక్కు వెళ్లింది.

ఆరోజు మా ఫ్రెండ్స్ అంతా కలిసి ఏ పనయితే చేశామో, అదే పని వీళ్లంతా ఈ రోజు చేయబోతున్నారన్న మాట...ఒకవేళ మేమెదుర్కొన్న లాంటి చేదు అనుభవమే వీళ్లకీ ఎదురైతే ఏం చేస్తారు? అందుకే వాళ్ల మాటల్లో జోక్యం చేసుకున్నాను నేను.

"చూడండి సత్యానందంగారూ...మీకు అభ్యంతరం లేకపోతే ఆ ఉదయ్ గారి బదులు నేను కంపెనీ ఇస్తాను...నాతో వస్తారా?'' అని అడిగాను నేను.

అంతవరకూ వాళ్లలో వాళ్లు మాట్లాడుకుంటున్న మిత్రబృందం...నావైపు తల తిప్పి ఆశ్చర్యంగా చూశారు.

సత్యానందం చిన్నగా నవ్వుతూ "మీరు కంపెనీ ఇస్తానంటే మాకూ సంతోషమే...కానీ చిన్న సవరణ. ఈరోజు ఎలాగైనా ఉదయ్‌ని కూడా మనతో పాటు పార్టీకి తీసుకువెళ్లాలి'' అన్నాడు.

"అవును. ఇందాక మీ మాటలు వినడం వలన మీ ఉద్దేశ్యం నాకు ముందే అర్థమైంది...అందుకనే అతనికి బదులుగా నేను కంపెనీ ఇస్తానంటున్నాను. కావాలంటే రేపు అతనితో గడుపుదురు గానీ...ఇవ్వాళ నాతో మీరంతా వస్తే...మీకో కథ చెప్తాను'' అన్నాను ఊరిస్తూ.

నేను కథలు రాస్తానని ఈ ఆఫీసులో చాలామందికి తెలుసు. నేను కథ అనగానే వాళ్లు చాలా సులభంగా నా ప్రతిపాదనకు అంగీకరించారు.

అచ్చు కాకుండానే కొత్త కథ తమకి ముందుగానే తెలుస్తుంది అనే సంతోషం కనిపించింది అందరి ముఖాల్లో.

అంతా కలిసి గ్రీన్‌పార్క్ హోటల్‌కి వెళ్దామని ప్రతిపాదించారు.

నేను ఓ.కే చేశాను.

ఎవరికి కావల్సినవి వాళ్లు ఆర్డరు ఇచ్చారు. నాకు కావల్సింది చెప్పి నెమ్మదిగా కబుర్లలోకి దించాను. మధ్యలో సత్యానందం గుర్తు చేశాడు కథ మాట. నేను వాళ్లని ఇక్కడకు తీసుకొచ్చిందే ఆ పని మీద...ఇక కథ చెప్పకుండా ఎలా ఉంటాను?

ఆ రోజు రామారావు స్నేహితులంతా కలిసి ఒక ప్లాన్ వేశారు చిన్న తమాషా చేద్దామని...రామారావు రోజూ సాయంత్రం అయిదున్నర అయ్యేసరికి ఫైల్స్ మూసేసి ఆఫీసు నుండి సరాసరి ఇంటికి వెళ్లిపోతాడు. మిగతా వాళ్లు...సరదాగా ఆడుతూ కబుర్లు చెప్పుకుంటూ రాత్రి తొమ్మిదీ పది గంటల వరకూ కాలక్షేపం చేస్తూ ఉంటారు.

రామారావు మాత్రం ఏదైనా పనికానీ, యూనియన్ మీటింగ్ కానీ ఉంటేనే అతను ఆఫీసు అవర్స్ అయ్యాక అక్కడ ఉంటాడు. లేకపోతే టంచన్‌గా అయిదున్నరకు ఇంటికి వెళ్లిపోతాడు. అతనికి మిత్రబృందం అంతా కలిసి ముద్దుగా 'హెన్‌పెక్డ్ హజ్బెండ్' అని పేరు పెట్టారు...అయినా పట్టించుకోలేదు రామారావు.

* * *

రామారావుకి భార్య అంటే చాలా ప్రేమ. అతని భార్యకి కూడా అంతే! ఏ రోజుకా రోజు కొత్తగా సాయంత్రం ఎప్పుడవుతుందా అని ఎదురుచూస్తూ ఉంటారు ఇద్దరూ. ఎప్పటిలాగే ఆ రోజూ ఫైల్లు మూసి లేచాడు రామారావు ఆ సాయంత్రం.

"ఏం గురూ ఇంటికేనా...ఈ ఒక్కరోజూ మాతో గడపకూడదా? అందరం

కలిసి సరదాగా పార్టీ చేసుకుందాం!'' అన్నాడు పాండురంగ.

"సారీ గురూ...ఇంటికి వెళ్లాలి'' అన్నాడు రామారావు నవ్వుతూ.

"ఇది ఎప్పుడూ ఉండే పాటే కదా! ఈ రోజు ఏమైనా సరే నువ్వు మాతో రావలసిందే. అందరం కలిసి సరదాగా పార్టీ చేసుకుందాం'' అన్నాడు శంకర్.

"సారీ...ఈ రోజు మేం సినిమాకు వెళ్దామనుకున్నాం...పోనీ రేపు పెట్టుకుందాం పార్టీ'' అన్నాడు రామారావు.

"ఈ రోజున్న సరదా రేపు ఉంటుందా? మీరే వెళ్లండి రేపు సినిమాకి'' అన్నాడు పాండురంగ.

ఆ మాట విని ఇబ్బందిగా ముఖం పెట్టాడు రామారావు.

అది చూసి "ఓహో ఇంట్లో పర్మిషన్ తీసుకోవాలి కదూ. నేను చెప్ప లేదా...మన వాడు ఏ పని చేయాలన్నా ముందక్కడ పర్మిషన్ తీసుకొని రావాలి'' అన్నాడు సుబ్బారావు రెచ్చగొడుతున్నట్లుగా.

"అదేం కాదు బ్రదర్. పిక్చర్ ప్రోగ్రాం మేము ముందుగానే ఫిక్స్ చేసుకున్నాం... పోనీ ఓ పని చేద్దాం. మీరు కూడా మీ వాళ్లని తీసుకురండి. అంతా కలిసి సరదాగా ఎంజాయ్ చేద్దాం'' అన్నాడు రామారావు. ఆ మాటకు ముగ్గురూ అతని వైపు అదోలా చూశారు.

"సరే వాళ్లతో పెట్టుకుంటే అయినట్లే...బోర్!'' అన్నాడు విసుగ్గా శంకర్.

"ఆదివారం పూటయినా కాస్త ఇంటి దగ్గర ఉండకూడదా?'' అని బ్రతిమాలే భార్యను..."ఇదేమైనా విశాఖపట్నం, హైదరాబాద్ అనుకుంటున్నావా...ఇక్కడ ఇంట్లో నీతో కబుర్లు చెపుతూ కూర్చుంటే నలుగురూ నవ్వుతారు. అయినా నేను ఇంటి దగ్గర ఉంటే మాత్రం ప్రయోజనం ఏముంది? నువ్వు వంటింట్లో కూర్చుంటావు'' అని గడుసుగా ఇతరుల మీదా వంట మీదా నెపం తోసేసి వెళ్లిపోతూ ఉంటాడు.

"వంట ఎంత సేపు. మీరు పేపరు చదువుతూ కూర్చుంటే ఒక గంటలో వంట పూర్తి చేసుకొని వస్తాను'' అని భార్య చెప్పేది కూడా వినిపించుకోకుండా...గంటా గంటన్నర వంట నెపంతో నాలుగు గంటలు క్లబ్‌లో కూర్చుని ఆలస్యంగా భోజనానికి వచ్చి...సెలవు రోజు కంటే ఆఫీసు ఉన్నప్పుడే నయం...తిండికి త్వరగా ఇంటికి వస్తారు... అని భార్య విసిగిపోయేలా చేసే ప్రబుద్ధుడతను.

ఇలాంటి వారి దృష్టిలో భార్య అంటే...పడక గదికి ఉపయోగపడే ఓ పదార్థం మాత్రమే.

అంతేగానీ వాళ్లలాగే సరదాలూ, సంతోషాలూ కావాలనుకునే మనసున్న మనిషిగా గుర్తించరు.

★ ★ ★

ఇక శంకర్ సంగతి. అనురాగం అనుకూల దాంపత్యం అనేవి పుస్తకాల్లో కనిపించే అందమైన పదాలే కానీ...అవి అనుభవంలోనివి కావని తీసిపారేస్తారు...కానీ అవి అనుభవిస్తే గానీ అర్థం కాని భావాలని అతనికి తెలియదు. అందుకోసం ఎప్పుడూ ప్రయత్నించలేదు కూడా!

"త్వరగా రాకూడదా?'' అనే భార్య మాటలకు "మగాడు తిరక్కా...ఆడది తిరిగీ చెడిందంటారు పెద్దలు. అయినా మా వాళ్లందరికంటే నేనే పెందలాడే ఇంటికి వస్తున్నాను....కావాలంటే సాక్ష్యం ఇప్పిస్తాను రా...ఇప్పుడు తొమ్మిదయింది. పది గంటల వరకూ మా వాళ్లసలు క్లబ్బు వదలనే వదలరు. నేను కాబట్టి తొమ్మిందింటికే వస్తున్నాను...అయినా మగాడన్నాక ఆ మాత్రం సరదా లేకపోతే ఎలా? నీ కోసం నా ఫ్రెండ్స్‌ను వదులుకోనా?'' అని ఎదురుదాడికి దిగే పాండురంగాతో వాదనకు దిగలేక ఆ భార్యామణి కాస్తా మౌనం వహిస్తుంది.

వాళ్లు ముగ్గురూ చెడ్డవాళ్లు కాకపోయినా...ఉగ్గుపాలతో అబ్బిన సంస్కారం వాళ్లను అంతకంటే పైకి ఆలోచించనివ్వడం లేదు.

దాంపత్యానికీ, అనురాగానికీ అర్థం తెలుసుకొని...జీవితంలో నవ్వులు పండించుకున్న రామారావు వారి దృష్టిలో...చేతకానివాడూ, పెళ్లాం చేతిలో కీలుబొమ్మ.

ఆ సాయంత్రం ఎలాగైనా రామారావుని ఇంటికి వెళ్లకుండా ఆపాలని ప్రయత్నం చేసిన మిత్రబృందం చివరకి విజయం సాధించారు. రామారావుకి ఉండిపోక తప్పలేదు.

ఆ విషయం భార్యకు ఫోను చేసి చెప్దామనుకుంటే... ఇంట్లో ఫోను డెడ్ అయిన కారణంగా తాను ఇంటికి ఆలస్యంగా వస్తున్న విషయాన్ని భార్యకు తెలియజేయలేక పోయాడు.

అన్యమనస్కంగానే వారితో జత కలిశాడు.

"బ్రదర్! నాదో చిన్న ప్రపోజల్. ఎక్కడో బార్‌కి వెళ్లి గడిపే బదులు ఆ పార్టీ ఏదో మన క్లబ్‌లోనే అరేంజ్ చేసుకుందాం. చీప్‌గా అవడమే కాకుండా మనం సరదాగా పేకాడుకుంటూ ఎక్కువ టైము ఎంజాయ్ చేయవచ్చు''


## కుటుంబ నియంత్రణ ఫెయిలయితే!

చైనాలో కుటుంబానికి ఒకే బిడ్డ అని నియంత్రించారు. మన దేశంలో కుటుంబ నియంత్రణ ఫెయిలయింది. 2030 నాటికి మన జనాభా చైనాను మించిపోతుందిట. ప్రస్తుతం మన జనాభా 110 కోట్లు. 2050 నాటికి 160 కోట్లకు చేరుతుంది. 2000లో 15-64 ఏళ్ళవాళ్ళు అంటే వర్కింగ్ హేండ్స్ 62 కోట్లుంటే 2025కి 94 కోట్లు. 2050కి 106 కోట్లు చేరతాయిట. అయితే చైనా కంటే మన దేశం మరో విషయంలో ముందుంది. మన దేశంలో ఇప్పటి సరాసరి వ్యక్తి వయస్సు 26 వుంటే చైనాది 33. అంటే త్వరలోనే చైనాలో రిటైరయ్యే వాళ్ల సంఖ్య పెరిగి వర్కింగ్ హేండ్స్ తరిగిపోతారన్నమాట. 2020 నాటికి భారత్‌లో 4.7 కోట్లమంది అదనపు పని వాళ్ళుండగా, అమెరికాలో 1.7 కోట్లమంది, చైనాలో కోటిమంది తక్కువవుతారుట. 2010 నాటికే చైనా ఆదాయవృద్ధిని భారత్ అధిగమిస్తుందిట. మన దేశంలో ఫెయిలయిన కుటుంబ నియంత్రణ ప్రపంచంలోని వర్క్‌ఫోర్స్‌ని పెంచబోతోందంటే చిత్రంగా వుంది కదూ.

## ట్యూరిన్ కుక్కల భోగం

ఇటీవల ఇటలీలోని ట్యూరిన్‌లో ఒక చట్టం అమల్లోకి వచ్చింది. పెంపుడు కుక్కల్ని రోజుకు మూడుసార్లు షికారుకు తీసుకెళ్లని యజమానులకి 500 యూరోల జరిమానా విధిస్తారట. తమ కుక్కల అందం కోసం వాటి జుట్టుకి కలరింగ్ చేయరాదని, జంతువులను ఏ విధంగానూ హింసించరాదని ఆ చట్టం ఆదేశిస్తోంది.

-విమలారామం



అన్నాడు శంకర్. అతని ప్రతిపాదన అందరికీ నచ్చి వెంటనే ఆమోదించారం దరూ.

కబుర్లు చెప్పుకుంటూ...మధ్య మధ్యలో మందు సిప్ చేస్తూ పేకాడుకోసా గారందరూ... చాలా ఆటలు రామారావే గెలిచాడు...ఎనిమిది గంటల వరకూ ఆడి ఇక ఇంటికి వెళ్తానంటూ లేచాడు రామారావు.

"అదేమిటి బ్రదర్...మా డబ్బులన్నీ నువ్వే గెల్చుకున్నావు. కనీసం పార్టీ అయినా చేయకుండా ఆ డబ్బులన్నీ పట్టుకొని వెళ్లిపోదామనుకుంటు న్నావా?" అన్నాడు శంకర్ వేళాకోళంగా.

"సెకండ్ షోకి వెళ్దాం ఉండు గురూ!" అని బలవంతపెట్టాడు సుబ్బా రావు.


తప్పనిసరై ఉండిపోయాడు రామారావు.

వాళ్లతో కలసి ఆడుతున్నా అతని మనస్సంతా అతని భార్య సంధ్య మీదే ఉంది. ఎంత కంగారుపడుతుందో సంధ్య అని లోలోన మధనపడసాగాడు.



## కొత్త లైఫ్ స్టయిల్

జీవితంలో ఏదైనా అనుకోనిది జరిగితే గానీ కొన్ని మార్పులు చోటుచేసుకోవు. తన కష్టార్జితాన్నంతా కన్నవాళ్లు దోచుకుతింటున్నారని వాళ్లతో తెగతెంపులు చేసుకున్న అమీషా పటేల్ తాజాగా తన పేరులోని 'పటేల్'ని కూడా తీసేసింది. ఇప్పుడు తనని అంతా 'అమీషా' అనే పిలవా లని కోరుతోంది. అంతే కాదు, ఈ అమీషా ఇంగ్లీషు స్పెల్లింగ్‌లోనూ మార్పు చేసుకుంది.




చివరికి మిత్రులందరితో కలిసి సెకండ్‌షో సినిమా చూసి ఇంటికి బయలుదే రాడు.

★ ★ ★

భర్త సినిమాకు వెళ్దామని చెప్పడం వలన రామారావు ఎప్పుడొస్తాడా అని అయిదు గంటల నుండే ఎదురుచూడసాగింది సంధ్య...ఆరయినా రామా రావు రాకపోవటంతో ఆశ్చర్యపోయింది. సినిమాకు వెళ్దామన్నారు రాలేదేం? అని మరో గంట వరకూ అలా అటూ ఇటూ కాలుగాలిన పిల్లిలా తిరుగుతూనే ఉంది సంధ్య. ఎనిమిది గంటలవరకూ ఎలాగో ఓపిక పట్టింది. చివరికి కంగారు అణచుకోలేక "మీ అబ్బాయి ఇంకా రాలేదు...నాకేమిటో కంగారుగా ఉంద త్తయ్యా!" అంది సంధ్య అత్తగారితో.

"వస్తాడులేమ్మా...రోజూ పెందలాడే రావడం లేదా...ఏదో పని తగిలి ఉంటుంది. అందుకే రాలేదు...పోనీ ఆఫీసుకో సారి ఫోనుచేసి కనుక్కో రాదా...ఎందుకు లేటయిందో?" అంది సుశీలమ్మ.

"నిన్నటి నుండీ మన ఫోను పనిచేయడం లేదు కదత్తయ్యా..ఇంకేం చేస్తాను. ఇంతకుముందు ఎప్పుడూ ఇలా జరగలేదు... ఆలస్యంగా వచ్చేట్ల యితే ముందే చెప్పేవారు. ఈ రోజు సినిమాకు వెళ్దామని కూడా అన్నారు...మరి ఎందుకని రాలేదో?" అంది సంధ్య ఆరాటంగా.

"పిచ్చి పిల్లా...ఈ మాత్రానికే ఇంత కంగారా? ఇదే మా కాలంలో అయితే మీ మావయ్య ఎప్పుడు వచ్చేవారో తెలుసా? అర్ధరాత్రి దాటేది... మరి మా అబ్బాయో? అయిదున్నరకల్లా వచ్చేస్తున్నాడు...అయినా ఈ కాస్త ఆలస్యానికే నువ్వు ఇదైపోతున్నావు గానీ...ఆ రోజుల్లో ఎంత లేటయినా అడగడానికి మాకు ఆర్డరు ఉండేది కాదు!" అంది సుశీలమ్మ గతం తలచుకుంటూ.

అత్తగారు అలా అనడంతో ఏమో ...ఏం పని ఉందో అని సరిపెట్టుకుంది. తొమ్మిదయినా పదయినా రామారావు రాకపోవడంతో కంగారెత్తి పోయింది సంధ్య.

అంతవరకూ ఇప్పుడొస్తారు...అప్పుడొస్తారు అని భోజనం కూడా చేయ కుండా అతని కోసమే ఎదురుచూస్తున్న సంధ్యకు...ఏం చేయాలో తోచలేదు. సుశీలమ్మ భోజనం చేయమని ఎంత చెప్పినా..."మీ అబ్బాయి వచ్చాక చేస్తా నత్తయ్యా!" అంటూ తినకుండా అలా ఉండిపోయింది.

నెమ్మదిగా పదకొండు గంటలయింది...అయినా రామారావు రాలేదు. అలా చూస్తూ ఉండగానే పన్నెండు కూడా అయింది. రామారావు ఎందుకు రాలేదో అర్థం కాక...ఏం చేయాలో తెలియక గాభరా పడిపోయింది సంధ్య. నిద్రపోతున్న అత్తగారిని లేపుదామా అంటే ఆమెకు రాత్రిళ్లు నిద్ర సరిగ్గా పట్టడం లేదని నిద్రమాత్రలు వేసుకొని పడుకుంటోంది.

పోనీ మరిది రమేష్‌ని లేపి ఆఫీసుకు పంపిస్తేనో? అనుకుంది. కానీ రాత్రి పన్నెండు గంటల వరకూ ఏ ఆఫీసు తెరిచి ఉంటుంది? అని ఆ ప్రయత్నం విరమించుకుంది.

ఇక చేయగలిగిందేమీ లేక ఏడుస్తూ కూర్చుంది సంధ్య...ఏ చిన్న చప్పు డైనా రామారావే వచ్చాడని ఆత్రంగా లేచి కూర్చునేది...కానీ ఫలితం శూన్యం. అలా పడుకున్న సంధ్య మనసులో ఎన్నో సందేహాలు మొలకెత్తాయి. ఎన్నడూ లేనిది రామారావు ఈ రోజు ఇంత టైమయినా...ఇంటికి రాలేదు ఎందుకని?

అసలే ఈ ఊరిలో ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు కొట్లా టలు జరుగుతూనే ఉంటాయి. ఎవరికి ఎవరి మీద కోపం వచ్చినా సోడాబుడ్లు పగలవలసిందే.

దాని ఫలితంగా రోడ్డున పోయే అమాయకులు ఒకోసారి బలైపోతూ ఉంటారు.

కొంపతీసి అలాంటిదేదైనా జరిగి...రామారావు ఇంటికి రాలేదా? అనే ఆలో

చన రావడంతో...సంధ్య గుండె ఝల్లుమంది భయంతో. గుండెల్లో సన్నగా పోటు ప్రారంభమయింది. సంధ్యకు అప్పుడప్పుడూ గుండెల్లో నొప్పి వస్తూ ఉంటుంది. సాయంత్రం నుండీ మనసులో అదో విధమైన భయంతోనూ, ఆతృతతోనూ..సతమతమవుతున్న సంధ్యకి ఈ విషయం తలపుకు రావడంతోనే మరీ బేజారెత్తిపోయింది.

మొదట...చిన్న నొప్పేకదా అదే సర్దుకుంటుంది అని అశ్రద్ధ చేసిన సంధ్యకు...సమయం గడిచిన కొద్దీ ఆందోళన తోడై నొప్పి ఎక్కువయింది. ఎప్పుడైనా నొప్పి వచ్చినప్పుడు వేసుకొమ్మని డాక్టర్ ఇచ్చిన...'ట్రైనైట్రేట్' టాబ్లెట్లు ఆ గదిలోనే అలమారులో ఉన్నాయి. టాబ్లెట్లు వేసుకుందామని మంచం మీద నుండి లేవడానికి...ప్రయత్నించి విఫలురాలైంది సంధ్య.

కనీసం గొంతెత్తి ఎవరినైనా పిలుద్దామన్నా గొంతు పెగల్లేదు సంధ్యకి...ఆమె కళ్ల ముందు క్రమక్రమంగా ఏవో నల్లని వలయాలు కమ్ముకోసాగాయి. "ఏమిటి? నేను చచ్చిపోతున్నానా...ఇంక నా రామారావుని చూడలేనా?'' అనుకుంది సంధ్య కళ్లు మూతలు పడుతూండగా.

అంతవరకూ బాధతో మెలికలు తిరిగేట్లు చేసిన గుండెనొప్పి పోతూ పోతూ సంధ్య ప్రాణాలను కూడా పట్టుకుపోయింది. శాశ్వత నిద్రలోకి జారిపోయింది సంధ్య.

సినిమా చూసి ఇంటికి వస్తూ..సంధ్య నా గూర్చి ఏమనుకుంటుందో అని ఉరుకులు పరుగుల మీద ఆదుర్దాగా ఇంటికి వచ్చాడు రామారావు.

"మొత్తం మీద మనవాడు కూడా మగాడనిపించుకున్నాడు ఇన్నాళ్లకు!'' అని మిత్రత్రయం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ ఇంటిదారి పట్టారు.

తలుపులు దగ్గరగా వేసి ఉండడంతో...రామారావు తట్టనక్కరలేకుండానే తలుపులు తెరుచుకున్నాయి...నా కోసం సంధ్య ఇంకా మేలుకునే ఉందన్న మాట... అనుకొని లైటు వేసి "సంధ్యా!'' అని పిలిచాడు మెల్లగా.

ఇంతవరకూ ఏ పిలుపు కోసమైతే ఆతృతగా ఎదురుతెన్నులు చూస్తూ గడిపిందో ఆ పిలుపుకు అందని దూరానికి వెళ్లిపోయింది సంధ్య.

కళ్లు తెరుచుకుని తనని చూస్తూ కూడా పలకకుండా ఊరుకున్న భార్యను చూసి..."బాగా కోపమొచ్చింది కదూ...ఇంకెప్పుడూ ఇలా చేయనులే!'' అని లాలనగా అంటూ మంచంమీద కూర్చుని సంధ్యని తట్టి లేపాడు. ఆమెలో ఎటువంటి చలనం లేకపోవడంతో కంగారుగా..."సంధ్యా...సంధ్యా!'' అని పిలుస్తూ కుదిపాడు. అచేతనంగా ఉన్న భార్యను చూసి "సంధ్యా!'' అని వెర్రి కేక పెట్టి ఆమె మీద వాలిపోయాడు.

అప్పుడే ఏదో పీడకల కని లేచి మంచినీళ్లు తాగుతున్న రామారావు తండ్రి రామనాథం కొడుకు కేక విని ఆదుర్దాగా వచ్చారక్కడికి. జరిగిన ఘోరం చూసి అవాక్కయి పోయారు...క్షణంలో ఇల్లంతా శోకమయమైపోయింది.

మర్నాడు విషయం తెలుసుకున్న శంకర్, సుబ్బారావు, పాండురంగలు మ్రాన్పడి పోయారు. 'తాము చేసిన ఒక చిన్న తమాషా మూలంగా ఒక నిండు ప్రాణం బలైపోయింది' అని పశ్చాత్తాపంతో కృంగిపోయారు. రామారావు ముఖం చూసేందుకు సిగ్గుపడ్డారు.

ఏదో పరిహాసానికి చేసింది ఒక పచ్చని సంసారం విచ్ఛిన్నం అయిపోయేట్లు చేసింది.

రామారావు ఇప్పుడు పిచ్చివాడిలా తయారయ్యాడు. అతని ఆనందాన్ని భగ్నం చేసిన కిరాతకుల్లా వాళ్లు ముగ్గురూ మిగిలారు.

"ఇదీ కథ...ఇలాంటి కథనే ఈ రోజు మీరు తిరిగి ప్రారంభించాలనుకున్నారు. అది సుఖాంతమవుతుందో దుఃఖాంతమవుతుందో నేను చెప్పలేను. కానీ మన సరదా ఒకోసారి ఎదుటివాళ్లకి ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. స్నేహితులతో ఎంజాయ్ చేయడం తప్పని నేను అనను... కానీ ఎవర్నీ బలవంతపెట్టి మాత్రం ఆపకూడదు. వీలైతే రామారావులా మనం కూడా మన కుటుంబాలతో ఆ సరదాలను పంచుకోవడానికి ప్రయత్నించాలి'' అన్నాను నేను కథ ముగిస్తూ.


నేను చెప్పిన కథ విని సత్యానందం మిత్రబృందం...చలనం లేని వాళ్లలా బిగుసుకుపోయారు. చాలాసేపటికి గానీ వాళ్లు తేరుకోలేకపోయారు.

ముందుగా వేణు తేరుకుంటూ "థాంక్సండీ రంగాగారూ...మేం కావాలని కాకపోయినా సరదాగా ఈ పనిచేయాలనుకున్నాం. కానీ దాని ఫలితం ఇంత ఘోరంగా ఉండవచ్చని మీరు చెప్పడంతో బ్రతికిపోయాం. మేం చెడేది కాక అతన్ని కూడా చెడపాలనుకున్నాం. మీ కథ మా కళ్లు తెరిపించింది'' అన్నాడు.

మిగతా వాళ్ల ముఖాల్లోనూ అదే భావం తొంగిచూసింది. ఇన్నాళ్లకు ఒక మంచి పనిచేసి ఆనాడు మేం చేసిన పాపంలో భాగాన్ని కొంతవరకైనా తగ్గించుకున్నాను కదా! అని హాయిగా నిట్టూర్చాను.

★

## క్రేజీ కాంబినేషన్



తొలి సినిమా 'జయం' బంపర్ హిట్ తర్వాత నితిన్‌కి అంతటి హిట్ రాలేదు. మలి చిత్రం 'దిల్' పర్వాలేదనిపించుకున్నా ఆ తరువాత వచ్చిన చిత్రాలు అతని కెరీర్‌కి పెద్దగా ఉపయోగపడలేదు. తాజాగా 'ధైర్యం' కూడా ఫ్లాప్ కావడంతో నిరాశలో వున్న నితిన్‌కి ఇప్పుడు ఆశలు రేకెత్తించే అవకాశం వచ్చి పడింది. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో అవకాశం అంటే మరి మామూలు సంగతి కాదు కదా! అంతే కాదు, ఇందులో నితిన్‌కి జోడీగా లేటెస్ట్ క్రేజీ హీరోయిన్ త్రిష నటిస్తోంది. నితిన్-త్రిష జంటగా రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో సినిమా అంటే చెప్పేదేముంది? సో, నితిన్ ఓ బంపర్ హిట్ కొడతాడేమో చూడాలి!

